

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 8


జిల్లాలో 'ఇందిర మహిళా శక్తి'

# చీరల పంపిణీ... విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మిగతా 2లో



శిథిలావస్థకు చేరుకుంటున్న లక్షల రూపాయల

## భవనాలు పట్టించుకోని అధికారులు



మేజర్ న్యూస్ పీఏ పల్లి.. పీఏ పల్లి మండలం లో గల వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనాలు లక్షల రూపాయల విలువ గలిగినవి శిథిలావస్థకు చేరుకుంటున్న పట్టించుకునే వారు లేరని మండల ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి ఆనాటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రారంభంలోనే అనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గ్రామాలలో ఉన్న రైతులు ఎలాంటి ఇబ్బందులు పడుకుంటా ఉండాలన్న ఉద్దేశంతో నూతన వ్యవస్థను ఏర్పాటు చేసి సహకార పరపతి సంఘ భవనాలు ఏర్పాటు చేసినారు మండలంలోని పీఏ పల్లి మండల కేంద్రం గుడిపల్లి మేడారం అజ్మాపురం పేర్వాల గ్రామాలలో పరిసర గ్రామాల రైతులకు సహకారంగా వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనాలు ఏర్పాటు చేసి చైర్మన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు అనంతరం కొద్ది కాలానికి పరిసర గ్రామాలలో ఉన్నటువంటి భవనాలను వదిలేసి మండల కేంద్రంలో గల భవనాని పరిగణలోకి తీసుకొని పరిగణలోనికి మండల మొత్తానికి పిఎసిఎస్ చైర్మన్ ఒక్కరిని ఏర్పాటు చేసి నేటి వరకు వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇలా ఉండగా మిగతా గ్రామాలలో ఉన్న పిఎసిఎస్ భవనాలు లక్షల రూపాయల విలువ గలిగినవి శిథిలావస్థకుచేరుకొని పూర్తిగా నిరుపయోగంగా మారిపోయినవి ఈ భవనాలను మరమ్మతులు చేసి ప్రజల అవసరాలకు ప్రభుత్వం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా మండల ప్రజలు పేర్కొంటున్నారు ఈ భవనాలలో మేడారం గ్రామంలో ఉన్న భవనం కొన్ని సంవత్సరాల క్రితం పూర్తిగా నిరుపయోగంగామారగా గుడిపల్లి పేర్వాల అజమాపురం గ్రామాలలో గల భవనాలు శిధిరావస్తు చేరుకున్నాయి ఈ భవనాలను ఇలాగే వదిలేస్తే పూర్తిగా కూలిపోయి లక్షల రూపాయలు ఆస్తులు వృధా అయ్యే అవకాశం ఉందని మండల ప్రజలు పేర్కొన్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని శిథిలావస్థకు చేరుకున్న పి ఎస్ ఎస్ భవనాలను మరమ్మతులు చేసి ప్రభుత్వ అధికారులు ప్రజల అవసరాలు తీర్చేందుకు ఉపయోగించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



పెన్ పహాడ్ మేజర్ న్యూస్ :ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పెన్ పహాడ్ మండల%శీ% లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. మిగతా 2లో

## ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ రెడ్డి





నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నవంబర్ 12 నుండి 19 వరకు వారోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించడం జరిగిందని రెవిన్యూ అధికారి వై అశోక్ రెడ్డి పేర్కొన్నారు. చివరి రోజు జిల్లా స్థాయి సమావేశాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించడం జరిగిందనారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి వై అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేయడం జరుగుతుందని వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వీరికి ఆసరా పెన్షన్ తో పాటు మెరుగైన జీవనశైలి కోసం,సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయం తో పని చేస్తుందని వయోవృద్ధుల కొరకు ఉచిత ఆశ్రమం స్థల కేటాయింపు జరిగిందని అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల రెవెన్యూ పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో వీరి యొక్క కేసుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు వయవృద్ధుల సంక్షేమం కోసం త్వరలోనే డే కేర్ సెంటర్ ని ప్రారంభం కోసం సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు ఈ సందర్భంగా కెవి కృష్ణవేణి జిల్లా సంక్షేమ అధికారిని మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రేమ అనురాగాలు ఉన్నప్పుడు వృద్ధులకు మరో బాల్యం లాంటిదని ఆమె అన్నారు వీరి కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ అనేది పనిచేయడం జరుగుతుందని వీరి యొక్క కేసులను సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన వయోవృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నాయకులు అదనపు వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి శ్రీకాంత్ సునీల్ ఆఫీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి బాలయ్య సునీత తదితరులు పాల్గొన్నారు.

# గంగలో హారతి దీపాలు వదిలిన భక్తులు..

మేజర్ న్యూస్ పీఏపల్లి.. కార్తీక మాసం చివరి రోజు పీఏపల్లి మండలం అజమాపురం గ్రామంలో పుష్కర ఘాటుల వద్ద ఉన్న నదిలో గ్రామ మాజీ సర్పంచ్ ఇరగ దిండ్ల రామకృష్ణ సుజాతదంపతుల ఆధ్వర్యంలో గ్రామస్తులు దీపాల హారతులను పూజలు చేస్తూ వారి వారి కోరికలు తీర్చాలని గంగమ్మను పూజించారు. గ్రామ ప్రజలంతా సుఖశాంతంగా ఉండాలని కార్తీక మాసంలో గ్రామస్తులంతా పూజ లునిర్వహించి గంగా నది వద్ద గ్రామస్తులంతా చేరుకొని గంగకు పూజలు నిర్వహించి హారతులను వదిలారు గంగమ్మ తల్లి గ్రామ ప్రజలందరి నిఎల్లవేళలా కాపాడాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నేనావత్ రాంబాబు నాయక్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు వడితే రమేష్ నాయక్ డిఎస్పి మౌనిక ఎస్సై నర్సింహులు గాశీరాం మకట్లాల్ శ్రీను డైరెక్టర్ రామకృష్ణ బి యాదగిరి జేయానందం ఆర్కే సేవా ఫౌండేషన్ రామకృష్ణ విజయ్ శ్రీను మురళి తదితరులు పాల్గొన్నారు



### జిల్లాలో 'ఇందిర మహిళా శక్తి'

# చీరల పంపిణీ... విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు . ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి.

పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి . "మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి. ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించండి. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశాము. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం . దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము.

మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసామన్నారు. పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేసామని.ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామన్నారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది న్నారు. జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్న రు. వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు.

జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డి ఆర్ డి ఓ వై. శేఖర్ రెడ్డి ,ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మొదటిపేజీ తరువాయి...** అనంతారం నారాయణగుడెం పిఎసిఎస్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కాంటాలలో, ధాన్యం ఎగుమతులలో, రైతులను ఇబ్బంది పెట్టకుండా వేగవంతం పెంచాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. కాంటాలలో ఎటువంటి తేడాలు వేసిన, రికార్డులు సక్రమంగా లేకపోయినా, ఎటువంటి అక్రమాల పాటుపడిన, సట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు యొక్క ర్యాంకులను , ఉపాధ్యాయుల విద్యని అభ్యసిస్తున్న విధానాన్ని పరిశీలించినారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి ఉన్నంత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విద్యార్థులకు సూచించారు. అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించినారు. లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసి నూతన గృహాలలో నివాసం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధరావత్ లాలు నాయక్, మండల అభివృద్ధి అధికారి జానయ్య, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఎంపీ ఓ రాజేశ్వర్, హౌసింగ్ బోర్డ్ ఏఈ నరేష్, ఏ ఈ ఓ శ్రావణి, సీఈవో ఆలకుంట్ల సైదులు, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం, ప్రధానోపాధ్యాయులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 108వ జయంతి సందర్భంగా ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో మహిళా కాంగ్రెస్ సేవా కార్యక్రమం






ఆలేరు,మేజర్ న్యూస్: జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలకు ప్రియదర్శిని ఉడాన్ సానిటరీ నాప్కిన్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు.ఇందిరా గాంధీ 108వ జయంతి పురస్కరించుకుని విద్యార్థినులకు నాప్కిన్స్ అందజేస్తూ,ప్రతినెల జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 200 మంది బాలికలకు ఈ నాప్కిన్స్ ఉచితంగా అందజేయబడుతున్నాయని నీలం పద్మ తెలిపారు.ఇందిరా గాంధీ సేవలను స్మరించుకుంటూ నీలం పద్మ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి,భారతరత్న ఇందిరా గాంధీ దేశ సమైక్యానికి,పేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన మహానేత.గరీబ్ హటావో నినాదంతో భారత ప్రజలతో మమేకమై,పేదలకు ఇండ్ల పంపిణీ,భూమిలేని వారికి భూకట్టాలు,20 సూత్రాల పథకం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశాన్ని ఒక తాటిపైకి తెచ్చిన ఘన నాయకురాలు అని ప్రశంసించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ,కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నేడు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా లాంఛనంగా ప్రారంభించారని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కవిత,బ్లాక్ అధ్యక్షురాలు మాధవి,మండల అధ్యక్షులు రేణుక,ఝాన్సీ,పాము అనిత,పరంజ్యోతి,సరోజనమ్,జ్యోతి,రేణుక,భాగ్య,మండల కమిటీ సభ్యులు,టౌన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా మండల పూజా కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 6 గంటల నుంచి కలశాలతో స్థానిక రామాలయం గుడి దగ్గర నుంచి ఊరేగింపుతో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడిలో అభిషేకాలు, హోమం, మహా పడిపూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు చిన్న పల్లి శ్రీనివాస్,ఐలా శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్,అలిశెట్టి శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు మన్నెం దుర్గారావు, యారవ సురేష్, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి,మంగళగిరి కిషోర్,సాయి, కొణతం చిన్న వెంకటరెడ్డి,సత్యనారాయణ రెడ్డి,ఆది రెడ్డి, నాగండ్ల శ్రీధర్, దొంతి రెడ్డి కర్ణాకర్ రెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి,ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి,దేవులపల్లి శంకరాచారి, బోళ్ల సంతోష్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్,చిలకరాజు దుర్గాప్రసాద్, రాము గౌడ్, సతీష్, సుఖేందర్ గౌడ్, సుధీర్ గౌడ్, రవి,రాకేష్, జానీ,గోపి,తాళ్ల సురేష్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి,కృష్ణా రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పోలా విశ్వనాథం, కందిబండ శ్రీనివాస్, రాచకొండ నాగ మాధవ్, రాచకొండ శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు



త్రిపురారం మేజర్ న్యూస్: త్రిపురారం మండల కేంద్రంలోని ఘనంగా నిర్వహించుకున్నట్లు మాజీ యం.పి.పి సలహాదారులు సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి పేర్కొన్నారు.మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో మరియు స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికీ పల్లెల్లోని ప్రజలు ఇందిరా గాంధీ సేవలను,చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటారని కొనియాడారు.తెలంగాణ ప్రజలైతే ఆమెను ఇప్పటికీ ఇందిరమ్మ అనే పిలుసుకుంటారన్నారు.పేదలకు ఇండ్ల నిర్మాణం,భూమి పంపిణీ,సంక్షేమ పథకాలకు ఆద్యురాలిగా ఇందిరమ్మను తెలంగాణ ప్రజానీకం గుర్తు చేసుకుంటూనే ఉంటుదన్నారు.ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ తెలంగాణకు ఆమె ఇచ్చిన ఒక ల్యాండ్ మార్క్ గుర్తుగా చెప్పొచ్చన్నారు.హైదరాబాదులో అనేక కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమలు నెలకొల్పిన కీర్తి ఆమెకే దక్కుతుందన్నారు.తన పాలన కాలంలో ఆమె ఎన్నో విజయాలు చూశారు.కష్టకాలంలో మెదక్ నుంచి ఆమెను గెలిపించిన కీర్తి కూడా తెలంగాణకు దక్కుతుందన్నారు.తెలంగాణ ప్రజలు ఆమెను ఆదరించారు అదేవిధంగా ఆమె తెలంగాణకు అభివృద్ధిని అందించిందన్నారు.ఇందిరా గాంధీ అంటేనే ధైర్యం,ఆత్మవిశ్వాసం,తెగువ,అంకుఠిత దీక్ష,సాధికారత వంటివి గుర్తుకు వస్తాయన్నారు.ఒక మహిళగా ప్రపంచ స్థాయినేతలతో పోటీపడి దేశాన్ని పాలించిన రాజనీతిజ్ఞురాలు.సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడానికి ఆమె పెట్టింది పేరు అని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ పాలన కాలంలో వ్యవసాయం నుంచి అంతరిక్షం,దేశ ఆర్థిక స్వావలంబన నుంచి అణుశక్తి దాకా ఎన్నో అంకురార్పణలకు ఆద్యురాలుగా ఎనలేని సేవలను చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, చంద్రారెడ్డి, అనంతరెడ్డి,బిట్టు రవి,ఆలంపల్లి జానయ్య, వెంకట్ రెడ్డి,నరేష్, హుస్సేన్,వేణు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,నాయకురాలు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## శౌర్యం,త్యాగం, ధర్మపోరాటానికి ప్రతీక ఝాన్సీ రాణి లక్ష్మీబాయి -సామాజిక కార్యకర్త చినుకని యువరాజు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : శౌర్యం,త్యాగం, ధర్మపోరాటానికి ప్రతీక ఝాన్సీ రాణి లక్ష్మీబాయి అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 192వ జయంతి సందర్బంగా శిక్షణ కేంద్రంలో ఆమె చిత్రపటానికి నిర్వాహకులు గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులార్పించారు.కార్యక్రమంలో నిర్వాహకులు కత్తుల జైపాల్,శిక్షకురాలు బి శ్వేత, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో, గౌరాయపల్లి చెరువు నుండి కాచారం చెరువు వరకు వెళ్లే కాలువ మరమ్మత్తు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇల్లు లేని పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి తమ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తెలంగాణలో ప్రతి మారుమూల ప్రాంతంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గౌరాయపల్లి చెరువు నుండి కాచారం చెరువు వరకు నీరు వెళ్లే కాలువ మరమ్మత్తు పనులను వెంటనే చేపడుతున్నామని దీనివల్ల రైతులందరికీ ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలువ మరమ్మత్తు పనులకు పూజలు చేసి ప్రారంభించారు. రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించనున్న విద్యుత్ సబ్స్టేషన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణంలో ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందుతుందని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నామని అన్నారు. అనంతరం రాజపేట పట్టణ కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ఎంతగానో ఉన్నాయని అన్నారు. ఆమె సేవలు వెలకట్టలేని ఆయన అన్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని, ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు డి ఈ బాలకృష్ణ, ఏఈలు నవీన్, బ్రహ్మం వర్క్ ఇన్స్పెక్టర్ సుమన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



నూతనకల్..మేజర్ న్యూస్ : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు.అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.అనంతరం ఎంపీడీవో సునితకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట చంద్రా రెడ్డి, తౌణుకునూరి సైదులు గౌడ్,కుంట పవన్ రెడ్డి,పాల్వాయి నరసయ్య,రాజశేఖర్, ప్రసాద్,పరశురాములు,వెంకన్న, లింగయ్య,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

31

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నూతనకల్..మేజర్ న్యూస్ :నూతనకల్ క్లస్టర్ పరిధిలోని ఎఫ్ పి సి, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బుషిగంపల జానయ్య బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలోని రైతులతో మాట్లాడారు.ఇప్పటివరకు ప్రతి సెంటర్ నుండి 9 నుంచి 10 లారీల నాణ్యమైన సన్నరకం, దొడ్డు రకం లారీ లోడ్ లను వారికి కేటాయించిన ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందని,ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటవెంటనే వారి బ్యాంకు ఖాతాల యందు నగదు జమ కావడం జరిగిందని దానితో పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. అందరూ రైతులు కూడా నాణ్యమైన,తూర్పార పట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,17% తేమశాతం ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఇమ్మారెడ్డి రేణుక,బద్దం జ్యోతి,భూపాల్ రెడ్డి, పులుసు ముత్తయ్య,శ్రీధర్ తదితర రైతులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని మంతపురిలో పండ్ల పంపిణీ



ఆలేరు, మేజర్ న్యూస్:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని మంతపురి గ్రామంలో భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన భారతరత్న భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా వేడుకలు విశేషంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ నిర్మాణంలో పోషించిన పాత్రను స్మరించుకుంటూ,త్యాగం,ధైర్యసాహసం,రాజకీయ దూరదృష్టి,దేశ సమైక్యత కోసం చేసిన కృషిని గ్రామ నేతలు వివరించారు.నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ గారు దేశాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వంగా నిలబెట్టిన మహా నాయకురాలు అని, పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, మహిళా సాధికారత, జాతీయ భద్రత కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. 'గరీబ్ హటావో' వంటి నినాదాలు దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికాయని అన్నారు.జయంతి సందర్భంగా గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి,స్కూల్ విద్యార్థులకు పోషకాహారంగా పండ్ల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలు భారతదేశ అభివృద్ధి పునాది రూపంలో నిలిచాయని,ఆ నాయకత్వం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఇటువంటి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు కస్తూరి కిష్టయ్య,పశువుల సంతోష్ రెడ్డి,పల్లె రాజాలు,గుమ్మడి సోమయ్య,పల్లె రాజయ్య గౌడ్,ఐలి శ్రీనివాస్,నువ్వుల శ్రీనివాస్,నువ్వుల రమేష్,ఐలి అంజయ్య గౌడ్,కళ్లెం రామ్ నర్సయ్య గౌడ్,బొల్లం నరసన్న,గ్రామ కార్యకర్తలు, యువత,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాణిలక్ష్మిబాయి జీవిత చరిత్ర విద్యార్థికి ప్రేరణ దాయకం -బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య పోరాటంలో మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం అని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని విద్యానగర్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి 192వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా విద్యార్థులు రాణి లక్ష్మీబాయి జీవితం, ఆమె మరణం,యుద్ధంలోని పాత్రను ప్రతిబింభించే సాంస్కృతిక కార్యక్రమలు ప్రదర్శన చేశారు.ఆయన మాట్లాడుతు.. విద్యార్థుల్లో దేశభక్తి, ధైర్యం, నాయకత్వ గుణాలను పెంపోదించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తు కోసం లక్ష రూపాయల సహాయం - హామీ ఇచ్చి ఆదుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్: సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన బొడిగె రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మృతి చెందిన పిల్లల భవిష్యత్తు కోసం అదనంగా లక్ష రూపాయల సహాయాన్ని అందిస్తానని మాట నిలబెట్టుకున్న చల్లమల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో కార్యకర్తల సహకారంతో అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు నిరుపేద కుటుంబాలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలివేరు నరసింహ,చెక్క నర్సింహ, బైకని నరేందర్ యాదవ్ మైలారం రాములు, అందే నరేష్ యాదవ్,బోయిని నరసింహ, చిలివేరు జున్ను, చింతల లింగస్వామి, మినుగు గోపాల్, ఏపూరి శివయ్య, దుర్గ ముత్యాలు, పెద్దగోని వెంకటేష్,పెద్దగోని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు



బొమ్మలరామారం మేజర్ న్యూస్: ధాన్యం సెంటర్లో తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల అధికారి కందగడ్ల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లో తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు ఉంటాయని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు రైతులకు తూకం వేసే క్రమంలో తేడాలు రావద్దని ఐకెపి సెంటర్ నిర్వాహకులను ఆయన ఆదేశాలు ఇచ్చారు వచ్చే ఒడ్లు పోయే వడ్లు లెక్కలను కరెక్ట్ గా చూడాలని ఆయన అయన సూచించారు.

## అనంతారం గ్రామ రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తిరుమలగిరి మేజర్ న్యూస్ :- తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చెంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తేమశాతం లేకుండా రైతులు ధాన్యాన్ని అరబెట్టాలని తెలిపారు. తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 రూ. బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. అనంతారం, నందాపురం, తిరుమలగిరి, ఈటూరు గ్రామల రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏవో నాగేశ్వర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, తిరుమలగిరి మండల డైరీ ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ ఆకుల వీరయ్య, కోర్డినేటర్ చెంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, రాపాక సోమేష్,సంకెపల్లి రఘునందన్ రెడ్డి,కృష్ణమూర్తి, రమేష్, అభిలాష్, లింగయ్య, ప్రభాకర్, వెంకన్న, రామచంద్రు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ :దేశ అభివృద్ధి,పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఘనత భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు అన్నారు.భారత దేశమొట్టమొదటి మహిళా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమ%శీ%ను బుధవారం నల్గొండ పట్టణంలోని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా బ్యాంకులను జాతీయ%శీ% చేసి నిరుపేదలకు బ్యాంకులను అందుబాటులోకి తీసుకొచ్చారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీకౌన్సిలర్లు,కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కత్తుల కోటి, జహంగీర్ బాబా,మామిడి కార్తీక్, గాలి నాగరాజు,జానీ,పాదం అనిల్,కంచర్ల ఆనంద్ రెడ్డి,పెరిక అంజయ్య,బోడ ప్రభాకర్, రంజిత్,తబ్రీజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి నుండి పిల్లాయిపల్లి, జూలూరు వరకు హెచ్ఎండిఏ నిధులు 6.58 కోట్లతో నిర్మాణం చేపట్టిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ్ముఖి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెద్దగూడెం గ్రామంలో గౌడ సంఘం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి చేస్తున్నామని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పిల్లాయిపల్లి దేశముకి పెద్దగూడెం జూలూరు గ్రామాల ప్రజల 30 ఏళ్ల కలను ఈరోజు సకారం చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. అదేవిధంగా పోచంపల్లి నుండి పెదరావులపల్లి బట్టు గూడెం వరకు రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశం ,సామ మధుసూదన్ రెడ్డి ,మర్రి నరసింహారెడ్డి ,ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ ,ఫకీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి ,కాసుల అంజయ్య, భూపాల్ రెడ్డి,తోట శ్రీనివాస్, ఈదయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సూర్య వెంకటేశం ,రేణిగుంట లాలయ్య, పడాల సతీష్ చారి ,భూషణం, బందెల ఆనంద్, మల్లేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్త్రీ శక్తి దివాస్ జయంతి ఉత్సవాలు



నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాలలో స్త్రీ శక్తి దివాస్ (ఝాన్సీ లక్ష్మీబాయి) జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ రాణి పాల్గొని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఝాన్సీ లక్ష్మీబాయి,రాణి రుద్రమదేవి వంటి మహనీయ స్త్రీలను ఆదర్శంగా తీసుకుని వారి యుద్ధనైపుణ్యం,ధైర్యసాహసాలను జీవితంలో అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిలివేరు శివ, సంయుక్త కార్యదర్శి బత్తుల శివ చరణ్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మొలుగూరి శివ,మీడియా ఇన్చార్జ్ బద్దం రిత్విక్, కళాశాల ఏబీవీపీ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మొగలిపాక సత్తయ్య
కొద్దిరోజుల నుండి కామినేని హాస్పిటల్ లో పెరాలసిస్ తో బాధపడుతూ ఉండగా వైద్య ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ గ్రామశాఖ నుండి రూ.25000 ల ఆర్థిక సహాయాన్ని బుధవారము వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ , మాజీ ఎంపీటీసీలు ఏదునోజు రాజానారాయణ ,మొగిలిపాక సంతోష్ , గ్రామశాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి యాదగిరి ,నాయకులు ఉడుతల వాసుదేవ్ , రెవల్లీ యాదగిరి , మొగిలిపాక యాదగిరి , రెవల్లీ అశోక్ , మొగిలిపాక గోపాల్ , మొగిలిపాక రమేష్ , జింక్ అశోక్ ,తొట రమేష్ , మొగిలిపాక బాల్నరసింహ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజ్ చిన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారము గుడ్ వర్క్ చారిటబుల్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్ చిన్నం సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చర్మ వ్యాధులకు, జనరల్ వ్యాధులకు సంబంధించి వారికి తగిన చికిత్సలను చేసి ఉచితంగా తన సొంత నిధులతో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ చిన్నం మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రజలకు తన వంతు సేవ చేయడమే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక మల్లేష్ యాదవ్ , ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, డాక్టర్ నర్మద, విజయానంద్,డాక్టర్ కుటుంబ సభ్యులు వరప్రసాద్, కరుణ లెస్లీ ,జక్కిలి శంకర్, జంగయ్య, మచ్చేందర్, శంకర్, మరియు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు కిరాణా సామాను అందజేసిన లింగయ్య యాదవ్



వలిగొండ మేజర్ న్యూస్ :మండల పరిధిలోని అరూర్ హనుమాన్ గుడి దగ్గర గ్రామంలోనీ అయ్యప్ప స్వాములకు 10000 రూపాయలతో 20 రోజులకు సరిపడా కిరాణా సామాను సామాగ్రిని అరూర్ యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల నరసయ్య సేవాసమితి. శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ అయ్యప్ప స్వాములకు అందజేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు గ్రామానికి చెందిన పిట్టల సుధాకర్. ఉడుత రామకోటి పిట్టల శివ కసర బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ స్వామివారికి పాదపద్మార్చన సేవ



భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ : స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అర్చక స్వాములు పాదపద్మార్చన సేవ ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారి కి పట్టు పితాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు బుధవారం కూడా పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

## మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి.. - ఆడబిడ్డ లకు సారె గా ఇందిరమ్మ చీర



"భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్ :ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సేర్ఫ్ సీఈఓ దివ్యదేవరాజన్ ,ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించు కున్నామన్నారు.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.

ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపడుతున్నామని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా మహిళలను యజమానులను చేశామన్నారు.స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు.

ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నేటి నుండి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేశామన్నారు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులు,మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ జిల్లాలో 1,91,811 మంది సంఘ సభ్యులు ఉన్నారని, 1,80,769 మందికి ఇప్పటివరకు ఇందిరమ్మ చీరలు వచ్చాయన్నారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు.మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జడ్పీ సీఈవో శోభారాణి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లా , మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములను కాపాడండి



వలిగొండ మేజర్ న్యూస్ :కబ్జా కోరల్లో చిక్కుకున్న మా భూములను రక్షించాలని మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బోగారం మంజుల కిష్టయ్య, పిట్టల కృష్ణ, గొడుగు సుధాకర్ అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని 708 సర్వేనెంబర్ లో 9 ఎకరాల 13 గుంటల భూమి, అదేవిధంగా 693లో 20 ఎకరాలు, 699లో 1ఎకరం 33 గుంటల భూమిని గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడు కబ్జా చేశారని, వీటిలోని కొంత భూమికి పట్టా ఉన్న తమ దగ్గర భూములను లాక్కొని కబ్జామీదికి రాకుండా అడ్డుకుంటున్నారని వారు వాపోయారు. తమ దగ్గర ఆక్రమించిన భూమిలో చేపల చెరువులను ఏర్పాటు చేశాడని వారున్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అసైన్డ్ భూమిని కేటాయించి పట్టాదార్ పాస్ పుస్తకం అందించినా వ్యవసాయం చేసుకొని జీవించలేకపోతున్నామని, గతంలో ఎన్నో సార్లు ప్రభుత్వాధికారులకు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని వారన్నారు. సొంత భూమి పైకి వెళ్లి వ్యవసాయం చేసుకోవడానికి ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన తమను బెదిరిస్తూ అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కు మా గోడు వెళ్ళబుచుకున్న నేటి వరకు న్యాయం జరగలేదని, దీనితో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే తమ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా నుండి విడిపించి భూమిలేని దళిత పేద రైతులకు అందించాలని వారు ఈసందర్భంగా కోరారు. మరో బాధితురాలు చిట్టేడి సుమలత ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ అరూరు గ్రామ శివారు సర్వేనెంబర్ 708ఆ1లో 2 ఎకరాల భూమి తన పేరుపై పట్టా ఉన్న గ్రామానికి చెందిన పలుకుబడి గల చిట్టెడి జనార్దన్ రెడ్డి, చిట్టెడి నరసింహారెడ్డి ఆక్రమించి తనను కబ్జాలోకి రాకుండా అడ్డుకుంటున్నారని, గ్రామంలోకి వస్తే అంతు చూస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు.

## పోరాటాలకు మారుపేరు ఈ ప్రాంతం,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### ప్రచార బస్సు జాతకు స్వాగతం పలికిన మండల సిపిఐ నాయకులు

సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారత గడ్డపై ఎర్రజెండాకు వందేళ్ల సందర్భంగా గద్వాల్ నుండి కొత్తగూడెం వరకు నిర్వహించే ప్రచార బస్సు జాతకు బహిరంగ సభ ఈనెల 26న ఖమ్మంలో జరిగే సభకు తరలి రావాలని ఊరు ఊరునా ప్రచార బస్సు జాతకు నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున నారాయణపురం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సిపిఐ పార్టీ మండల నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలలో భాగస్వాములై పోరాటాల గడ్డగా కీర్తి పొందిన నేల ఈ ప్రాంతమని అన్నారు. ఎందరో అమరవీరులు నేలకొరిగిన ప్రాంతంగా కమ్యూనిస్టు పార్టీలో కడసారి వరకు పార్టీలో కొనసాగుతూ ప్రజల కోసం పోరాడిన చరిత్ర ఈ ప్రాంత ప్రజలకు ఉన్నదని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు ప్రజల కోసమే పోరాడుతాయని పార్టీ స్థాపించి వందేళ్లు గడుస్తున్న నేటి వరకు కమ్యూనిస్టు పార్టీకి చెరగని ముద్ర ఉందన్నారు. డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభను కమ్యూనిస్టు సోదరులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ జిల్లా



కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, ఎండి ఇమ్రాన్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు మంచాల జంగయ్య,మంచాల సైదులు,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య,సుర్వి నరసింహ,పందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం పెంచాలి : హౌసింగ్ బోర్డ్ పిడి సిద్ధార్థ



పెన్ పహాడ్, మేజర్ న్యూస్ : మండలంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణాలను వేగవంతం పెంచి త్వరగతిన పూర్తి చేయాలని హౌసింగ్ బోర్డు పిడి సిద్ధార్థ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదేళ్ల గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రములు ఆయన అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలు త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని తక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే తక్కువ ఖర్చులో నిర్మించుకోవచ్చు నని ఎలాంటి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్ష లతో ఇల్లు పూర్తి అవుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సిద్ధార్థ , డి ఈ జబ్బర్ ,ఎంపీడీవో జానయ్య , ఏపీఓ రవి , ఏ ఈ నాగరాజు , వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా పంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.. ఏం కూర లచ్చమ్మ గారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



మునుగోడు,మేజర్ న్యూస్: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరవనిత, సంక్షోభాలను సవాళ్ళుగా స్వీకరించి గెలిచిన ఉక్కు మహిళా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మునుగోడు తాజా మాజీ సర్పంచ్ లు మిర్యాల వెంకన్న,మాదగోని రాజేష్ గౌడ్, తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,పందుల నరసింహ, పాల్వాయి జితేందర్ రెడ్డి, జంగిలి నాగరాజు,దండు లింగస్వామి,జాల మణి, బోయపర్తి ప్రసాద్,దుబ్బ రవి, బొందు రవి,సింగం గిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన మేకల వెంకట్



త్రిపురారం మేజర్ న్యూస్: త్రిపురరాం మండలం లో దుగ్గేపల్లి గ్రామంలో మేకల శ్యాంసుందర్ (%జు॰శ% సర్పంచ్) కుమారుడు వెంకట్ నల్లమేకల సోమమ్మ దశదిన కార్యక్రమం ఉంది వారి కుటుంబ సభ్యులు ఏమైనా సహాయం చేయండి అని వెంకట్ ని అడగడంతో వారికి 50 కేజీల బియ్యం ఇప్పించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ మన గ్రామంలో తన తరుపున ఎలాంటి సహాయం కావాలన్నా ముందు ఉంటానని చెప్పడం జరిగింది. దానికి గాను వారు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.

## ఆటపాటతో గంజాయి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం - ప్రజా కళాకారుడు బాదే నరసయ్య






గరిడేపల్లి మేజర్ న్యూస్ : సమాజంపై ఉన్న మక్కువతో ప్రజా ఉద్యమాలతో గత పది రోజులుగా తన లక్ష్యాన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మార్పుకై కంకణం కట్టుకొని రోజుకొక స్కూల్ నుండి తన కార్యక్రమాన్ని ఆటపాటతో పిల్లల్ని ఉత్తేజపరుస్తూ వారికి అర్థమయ్యే రీతిలో గంజాయి డ్రగ్స్ చెడు అలవాట్లపై ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా మోడల్ స్కూల్ గడ్డిపల్లిలో మాదకద్రవ్యాలు వాడొద్దని బాదే నరసయ్య ఆటపాట వినిపిస్తూ విలువైన మీ భవిష్యత్తుని అంధకారం చేసుకోవద్దని డ్రగ్స్ గంజాయి కి బానిసైతే జీవితం అంధకారమవుతుందని మరియు మీరు విజ్ఞాన జ్యోతులుగా వెలుగొందాలని అలాంటి విజ్ఞానం వైపు ప్రయాణించాలంటే మీరు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాల వైపు ప్రయాణించాలని ఈ దేశ భవిష్యత్తు మీ మీదే ఆధారపడి ఉన్నదని ఈనాడు దేశం ఎదుర్కొంటున్న దేశభక్తి లోపం మూలాన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం రేపు మీరు దేశభక్తులుగా ఎదగాలని ఈ సమాజాన్ని మార్చగలిగే శక్తి మీకే ఉందని మరియు పర్యావరణని పరిరక్షించుకోవాలి పర్యావరణ మనం రక్షిస్తే అది మనం రక్షిస్తుంది చెట్టు నీటిని ఇస్తుంది ఆక్సిజన్ ఇస్తుంది ఇలానే కార్పొరేటిజం కొనసాగితే భవిష్యత్తులో ప్రతి మనిషి ఒక సిలిండర్ పెట్టుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది ఈ చీకట్లో తొరగాలని ఆటపాట ద్వారా పిల్లలని విజ్ఞానం వైపు మల్చటానికి నా కృషి అని ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి టీచర్స్ నాగరాజు సతీష్ వీరభద్రం మల్లికార్జున రెడ్డి భీమ్లా శ్రావణ్ కుమార్ శైలజ శాంతి ప్రియ శివకృష్ణ చిన బాలయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు పూజలు



చింతపల్లి మేజర్ న్యూస్. గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా అయ్యప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. గురుస్వాములు జగతయ్య, ప్రవీణ్ శర్మ, ప్రతాప్ కుమార్, జంగయ్య , అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు. అదేవిధంగా శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో నవంబర్ 17 నుండి జనవరి 8వ తేదీ వరకు ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కనిగిరి. గోవర్ధన్ , అయ్యప్ప గురుస్వాములు తెలిపారు.

## శక్తివంతమైన మహిళ ఇందిరాగాంధీ...!



మర్రిగూడ, మేజర్ న్యూస్: భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అత్యంత శక్తివంతమైన మహిళ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మర్రిగూడ చౌరస్తాలో ఇందిరమ్మ ప్రతిమ వద్ద ఆమె జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గరీబీ హటావో, రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ అనే శక్తివంతమైన నిర్ణయాలను ఇందిరాగాంధీ తీసుకుందని కొనియాడారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి బాలయ్య, ఈద రాములు, మాజీ ఎంపిటిసి వరప్రసాద్,

మాజీ సర్పంచులు దండేటికార్ అనసూయ అంజయ్య, మాడం శాంతమ్మ వెంకటయ్య, ఐతపాక జంగయ్య, మార్నేని లుదయ్య, కొట్టం రమేష్, మలిగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్దన్ యాదవ్



సూర్యాపేట, మేజర్ న్యూస్ : విద్యార్థుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్న నకిరేకల్ సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పై తగు చర్యలు తీసుకోవాలని, ఆ కళాశాల గుర్తింపు రద్దు చేసి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, బుధవారం నల్లగొండ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చిన జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్. వారు మాట్లాడుతూ ఆ యొక్క కళాశాల ప్రిన్సిపల్ కొన్నేళ్లుగా అదే కళాశాలలో ఉంటూ అనేకమంది విద్యార్థుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు అని తెలియజేశారు. డబ్బులు ఇవ్వకపోతే పదవ తరగతి మెమో దాచిపెట్టి, మెమో ఎప్పుడో తీసుకపోయావని ఆ కళాశాల ప్రిన్సిపలే రికార్డు పుస్తకంలో సంతకం చేసి, విద్యార్థులకు నువ్వు సంతకం చేసావని చెప్పి భయభ్రాంతులకు గురిచేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు అని వారు వాపోయారు. ఆ కళాశాల యొక్క స్వచ్ఛంద సంస్థలు అనేక డబ్బులు ఇస్తున్న, అవి రావట్లేవని విద్యార్థుల దగ్గర ఆధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అవే కాక అనేక రూపాలలో ల్యాబ్, రికార్డ్స్, బుక్స్ ఇట్లా విద్యార్థుల దగ్గర అధిక డబ్బులు వసూలు చేసి ప్రిన్సిపల్ సొంత ఖర్చుల కోసం వాడుకొంటున్నారని సమాచారం కూడా తెలుస్తుందని తెలియజేశారు. తక్కువ జీతంలో అన్ ఎడ్యుకేషన్ పర్సన్స్ ని నియమించి వారికి వచ్చే జీతభత్యాలను ప్రిన్సిపాల్ తన సొంత ఖజానాలోకి తీసుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉన్నతాధికారులు వెంటనే ఆ కళాశాలపై పర్యవేక్షణ చేసి, తగు చర్యలు తీసుకొని, విద్యార్థుల డబ్బును మొత్తం రికవరీ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, కళాశాల గుర్తింపును రద్దు చేసి ప్రభుత్వ ఆధీనంలో తీసుకోవాలని, ప్రిన్సిపల్ పై తగు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి జైలుకు తరలించాలని, ముందు ముందు విద్యార్థులకు ఇటువంటి మోసాలు జరగకుండా అధికారులు చూసుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు . ఈ కార్యక్రమంలో తిక్కన బోయిన సతీష్ బంగారి, అల్లం శివ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ తో.. లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**-ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



రాజపేట, మేజర్ న్యూస్ : విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో రూ. 4 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్- స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్,మహేందర్ గౌడ్,ఇంజ నరేష్,గుల్లెన అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తహసిల్దార్ అనిత, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సేవ చేయడం పుణ్యకార్యం : కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్

### స్వాములకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



మునుగోడు,మేజర్ న్యూస్: భక్తులకు సేవ చేయడం పుణ్యకార్యం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ గీతమ్మ దంపతులు అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప, హనుమాన్ మరియు శివ స్వాముల అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరు నిరంతరం జరగాలన్నారు. మునుగోడు అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి అని అభిప్రాయపడ్డారు. అన్నదానం ద్వారా భక్తుల హృదయాలను గెలుచుకోవచ్చన్నారు. సమాజంలో ప్రేమ, స్నేహభావం పెరగాలన్నారు. అన్నప్రసాద వితరణ నిర్వహించిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యుడు పందుల నరసింహ, జంగిలి నాగరాజు,బండారి మల్లేష్, గుంటుక కృష్ణయ్య, గురుస్వాములు పోలే వెంకటేశ్వర్లు, మిరియాల రమాశంకర్, ఆలయ పూజారి శ్రీనివాసచారి, అయ్యప్ప హనుమాన్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 27న చెరువుగట్టులో బహిరంగ వేలం - ఈవో సల్వాది మోహన్ బాబు**

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండలం చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్ -1, ఎల్-1 వేల హక్కులను పొందుటకు ఈనెల 27న ఉదయం 11 గంటల నుండి గుట్టపైన వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. తలనీలాలు, పాదరక్షలు భద్ర పరచడం, పువ్వులు, బ్రేడ్లు సప్లై టికెట్ బుకింగ్ చేయుట, బ్రహ్మోత్సవాల ప్రచార రథాల ఏర్పాటు మండపానికి పూల అలంకరణ, తదితర హక్కులకు వేల వేనున్నట్లు పేర్కొన్నారు.

## అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ :ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం బంగారు కుంట తండా గ్రామంలో అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్ బంగారు నాయక్ గౌడుగు హనుమయ్య మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



చిట్యాల, నవంబర్ 19 (మేజర్ న్యూస్) దేశ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో ని అమిత్ రెడ్డి నివాసంలో బుధవారం నాడు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు ఈ కార్యక్రమమం లో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ %వీుజ% పోలగోని స్వామి ,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, సాగర్ల భిక్షం,కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల నరేష్,గుత్తా రవీందర్ రెడ్డి మేడబోయిన శ్రీను, గంగాపుర%శీ% వెంకన్న, అనంతుల శంకర్, మర్రి సత్తయ్య, బోయ లక్ష్మయ్య, వసుకుల శంకర్ ,కోరబోయిన లక్ష్మయ్య బొడ్డు యాదయ్య, ఉయ్యాల నర్సింహా మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యి మందితో సమానం : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**- అనేక త్యాగాలతో నిలిచిన పార్టీ సిపిఐ - ప్రపంచం మొత్తం కమ్యూనిస్టు వైపు ఆలోచన చేస్తుంది**




మునుగోడు,మేజర్ న్యూస్: ఒక్క సిపిఐ కార్యకర్త వెయ్యి మందితో సమానం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 15న గద్వాల నుంచి ఖమ్మం వరకు కొనసాగుతున్న బసు ప్రచార జాతర బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఆయన సిపిఐ మండల సమితి నాయకులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం మరింత పెరగనుందని ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు. నల్గొండ జిల్లాలో పేత్తందారులకు వ్యతిరేకంగా నిజాం సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ సమరశీల పోరాటాలు చేసిందన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో సిసిఐ కొనుగోళ్లలో ఎకరానికి 7 క్వింటాలకు పరిమితి చేయడం పట్ల కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ఈనెల 26న ఖమ్మం జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు,కార్మికులు, కర్షకులు, శ్రామికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం, బోల్గురి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, బండమీది యాదయ్య, మందుల పాండు, వనం వెంకన్న, ఉప్పునూతల రమేష్, కాగితం వెంకన్న, మాధగోని సత్తమ్మ, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, బండారు శంకర్,కట్కూరి లింగస్వామి,చాపల విప్లవ్, ఉదయ్, గోపికూరు ఉదయ్ కుమార్ ,కట్ట దశరథ, నందిపాటి అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్యబస్తీలో పందుల దాడితో భారీగా వరి పంట నష్టం

**- రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్**





ఆలేరు, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీ ప్రాంతంలో పందుల దాడితో వరి పంటలు భారీగా నష్టపోవడంతో స్థానిక రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. బుధవారం రోజున సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ. ఇక్బాల్,సిపిఎం నాయకుడు మోరిగాడి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు నష్టపోయిన పొలాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు చిన్నం రాములు రెండు ఎకరాల్లో సాగు చేసిన వరి పంటలో ఒక ఎకరం వరి పంటను గత రెండు రోజుల్లో పందులు పూర్తిగా నాశనం చేశాయని,కనీసం వడ్ల గింజ కూడా కనిపించని పరిస్థితి ఉందని బాధిత రైతులు కన్నీళ్లతో వివరించారని తెలిపారు. వరి పక్కనే ఉన్న పత్తి పంట సైతం పందుల దాడికి గురై నష్టపోయిందని పేర్కొన్నారు. కేవలం చిన్నం రాములు మాత్రమే కాకుండా ప్రక్కన రైతులు మోరిగాడి శ్రీను,జలంధర్,వల్లపురెడ్డి సాయిరెడ్డి,మోరిగాడి బాలయ్య,ఘనగాని మల్లేష్,రాజబోయిన జలంధర్ తదితర రైతుల దాదాపు పది ఎకరాల పంటను పందులు నాశనం చేశాయని నాయకులు వివరించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికే ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల సమస్యపై గతంలో ఎన్నోసార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు నష్టపోల్సి వచ్చిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన పొలాలను తక్షణమే పరిశీలించి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని,లేకపోతే బహిరంగ ప్రదేశాలలో పందులను పెంచుతున్న యజమానుల నుండి నష్టపరిహారం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు తాహసిల్దార్ ఆంజనేయులు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు,మోరిగాడి మహేష్,మోరిగాడి బాలయ్య,కావడీ రామచంద్రయ్య, మోరిగాడి అంజయ్య, జలంధర్, రామచంద్రయ్య, అంజయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 28న సూర్యాపేటలో.. గీతన్నల రణభేరి.. కరపత్రం ఆవిష్కరణ

**కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న పిలుపు**



కనగల్ మేజర్ న్యూస్. ఈనెల 28న ఈనెల నవంబర్ 28న సూర్యాపేటలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభ లను నిర్వహించినట్లు మంగళవారంకేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న పిలుపునిచ్చారు. కనగల్ మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశం ఉప్పల గోపాల అధ్యక్షులు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. వెంకన్న మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 28 30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్ర గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సొసైటీలు టిఎఫ్టిఎఫ్ లు, పెన్షన్, ఎక్స్రేషన్ అండి కొన్ని హక్కులు సాధించుకున్నాం అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కలగీత వృత్తి గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను పట్టింపు లేదన్నారు, గీత కార్మిక సంఘాల సంక్షేమానికి ఒక పథకం కూడా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు ఇచ్చిన ఏ ఒక్క హామీను అమలు చేయలేదన్నారు అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 వేలకు, ఎక్సిగేషన్ 10 లక్షల పెంచాలని ప్రమాద నివారణ మృతి చేసే వారందరికీ జాతకం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, పెండింగ్ ఎక్సిగేషన్ వెంటనే విడుదల చేయాలని, మీరా మరియు తాటికల్ ఈత ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటు చేయాలని తరిత డిమాండ్లను సమాచారం పరిష్కరిస్తామన్నార. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు గోపాలు, పాలకూర సైదులు, లింగయ్య, యాదయ్య, నరసింహ, కృష్ణయ్య, రాజు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయి ఖో- ఖో పోటీలకు ఎంపిక



కోదాడ (మేజర్ న్యూస్ ) పంతంగిలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఖో- ఖో పోటీలలో కోదాడ మండలంలోని కూచిపూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శిరంశెట్టి కావ్య రాణించి రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపిక అయినట్లుప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని కావ్యని,పి.డి ప్రభాకర్ రావు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రావు, మోతిలాల్, ప్రసాద్ రావు,ఉపేందర్ రావు, దస్తగిరి, మంగమ్మ, పాపారావు గారు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



కోదాడ (మేజర్ న్యూస్) కోదాడ పట్టణంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బ్రాలెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు లిక్కి మోహన్ రావు యాదవ్, కొండల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షేక్ ఫయాజుద్దీన్, కె లక్ష్మీనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుడుముల రాంబాబు, చింతలపాటి శ్రీనివాసరావు, బాగ్దాద్, వెంకటేశ్వర్ రెడ్డి, కామల్ల ప్రవీణ్, కంపాటి పుల్లయ్య, షేక్ జహీర్, పవన్, దావల్, శోభన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ను కలసిన ఉపాధ్యాయులు



చిట్యాల, నవంబర్ 19 (మేజర్ న్యూస్) నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను చిట్యాల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. కట్టంగూర్ తహసీల్దారు కార్యాలయం ఆవరణలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుశీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి శాలువాతో సత్కరించారు.

విద్యాశాఖ ఆదేశాల ప్రకారం విద్యార్థుల పురోభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయనకు వివరించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సుశీల తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్,కోణం శ్రీనివాస్,నేలపట్ల సైదులు కూడా ఉన్నారు.

# ఎన్ పి ఎల్-6కు అన్ని విధాలుగా సహకరిస్తా

-గ్రామీణ క్రీడాకారులకు ఎల్లవేళలా సహకారం -- ఈనెల 28 నుంచి జరిగే ఎన్ పి ఎల్-6 పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎల్లవేళలా తాను సహకారం అందిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు.నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల28 నుంచి డిసెంబర్12 వరకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఎన్ పి ఎల్-6 పోస్టర్ ను నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు నిర్వాహకులతో కలిసి మంత్రి బుధవారం సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్,రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడలు,మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడతాయన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడాకారులంతా ఈ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.టోర్నమెంట్ పాల్గొనే విజేతలకు మొదటి బహుమతి రూ.2 లక్షల,22వేల 222,
ద్వితీయ బహుమతి రూ. 1 లక్ష,11 వేల111అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్,కేసాని వేణుగోపాల్ రెడ్డి,నిర్వాహకులు బోనగిరి ప్రభాకర్,ముత్తినేని నాగేశ్వరరావు,పాలకూరి శ్రీధర్, గంజి గిరి,కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి,సాయి,చిన్ని రంగ, మధు,నవీన్ రెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

తుర్కపల్లి , మేజర్ న్యూస్ : కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం వచ్చిన ధాన్యాన్ని నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లులకు తరలించారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం పెద్దతండ, ములకలపల్లి గ్రామాల్లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రానికి ఎప్పటికప్పుడు ఎంత దాన్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు .తేమశాతం వచ్చిన ధాన్యం ఇంకా ఎంత ఉందని అడిగి ఉదయం, సాయంత్రం తేమా శాతం చెక్ చేసి తేమా శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలన్నారు.తేమా శాతం వచ్చిన దాన్యం కేంద్రంలో ఉండటానికి వీల్లేదు అన్నారు.లారీలు రాక కాంట వేయలేదని తెలపడంతో సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి రోజు రెండు, మూడు లారీలు పంపించాలని లారీలు రాకపోతే ధాన్యం కుప్పలు కేంద్రాల్లో ఉంటే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంత రాత్రి అయినా కాంట చేసి మిల్లులకు తరలించాలన్నారు.కొనుగోలు చేసిన వరకు పెండింగ్ లేకుండా



ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జలజా కుమారి, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ళ నాగరాజు, పిఎసిఎస్ సీఈవో బోరెడ్డి జనార్దన్ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు


# ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శత ఘటాభిషేక పూజలు



యాదగిరి కొండ మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా బుధవారం దేవస్థానం ఆధ్వర్యం లో 'సామూహిక గిరిప్రదక్షిణ' కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 5:00గంటలకు వైకుంఠ ద్వారం వద్ద దేవస్థానం అధికారులు, అర్చకులు భక్తులతో కలిసి శ్రీ నారసింహుడి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. గిరిప్ర దక్షిణలో భాగంగా భక్తులు కిలోమీటర్లు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అష్టోత్తర శతఘటాభిషేక కైంకర్యాన్ని ఆలయ అర్చకులు అట్టహాసంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లకు శతఘటాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో స్వామివారికి



## గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు



అర్చనా, అభిషేకాలు నిర్వహించారు.
బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 33,43,041,00/-
%ఖ% శివసేనా రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వీరు కుటుంబసమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి వేదమండపంలో వేద పండితులు, అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేశారు.

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్:మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం కొండమడుగు గ్రామంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజలా ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడం రాజేష్ బాబు,రంగ గోపాల్ గౌడ్, వాకిట్ చంద్రశేఖర్ రెడ్డి,రాము,శేషు హనుమంతరావు,సామల ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్ నాగరాజు,మధు గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు అరిగే శ్రీధర్,సోమశివకుమార్ . దేశంవిజయ్ గౌడ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



తుర్కపల్లి, మేజర్ న్యూస్ : వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామంలో ఇప్పటివరకు మంజూరైన ఇండ్ల నిర్మాణంలో ఏ ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.నిర్మాణం పూర్తయి ఉన్న ఇంటిని పరిశీలించారు ఇప్పటివరకు మూడు బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు.త్వరగా పూర్తి చేస్తే మిగిలిన లక్ష రూపాయల కూడా మీ అకౌంట్లో వెంటనే జమావితాయని తెలిపారు.మీదే ఆలస్యం వెంటనే పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని లబ్ధిదారున్ని అన్నారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కూరెల్ల నాగరాజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ నిర్భరతను పెంపొందించేందుకే ఇందిరా మహిళా శక్తి పథకం



కోదాడ (మేజర్ న్యూస్) ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మనిర్భరతను పెంపొందించేందు కే నని మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. కోదాడ పట్టణంలోని తిరుమల హాస్పిటల్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సరిత ఫ్యాషన్ డిజైనింగ్ షాపును మున్సిపల్ కమిషనర్ రమాదేవి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు ముందుకు వస్తే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు. ప్రాంతీయ మహిళల్లో ఉత్తేజాన్ని నింపింది అన్నారు.నమిత మెప్మా మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు సోమపంగు సైదమ్మ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఈ షాప్ ప్రారంభోత్సవంలో సీఓ వెంకన్న, డాక్టర్ ప్రమీల, అర్చన, చంద్రిక, జ్యోతి, అరుణ, పర్వీన్, దుర్గ, ధనలక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు